




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 13 ఆగష్టు 2025


# వలసవాదుల టికెట్ రాజకీయం

- నిజాయితీ నాయకుల నిరాశ"
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కోసం ఆర్థిక బలం,
- వ్యక్తిగత లాబీ ప్రజాసేవ గుమ్మం బయటే



**కొండాపూర్ మేజర్ న్యూస్**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాల్లో ప్రధాన పార్టీల్లో టికెట్ కేటాయింపులు మళ్లీ వివాదానికి దారితీస్తున్నాయి. గత ఏడాది నుంచీ కొనసాగుతున్న ధోరణి వలసవాదులకు, ఆర్థిక బలం ఉన్నవారికి ప్రాధాన్యం ఈసారి మరింత బలంగా కనిపిస్తోంది. నియోజకవర్గ అధిష్టానం, మండల స్థాయి ప్రభావశీల నాయకుల సూచనలకే చెల్లుబాటు ఉండి, నిజాయితీగా పార్టీకి సేవ చేసిన స్థానిక నాయకులు పక్కన పెడుతున్నారన్న

మిగతా 2 లో..



## అర్ధరాత్రి దొంగల హల్ చల్!

**గుమ్మడిదల మేజర్ న్యూస్**

- ఒకేసారి నాలుగు ఇళ్లపై దొంగల దాడి...
- తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు...
- విలువైన వస్తువులను ఎత్తుకెళ్లిన దుండగులు...



గుమ్మడిదల మండలం అన్నారం, ప్రకృతి నివాసులో, అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు.ఒకేసారి నాలుగు ఇళ్లపై దొంగలు దాడి చేశారు.అన్నారంలో వరుస చోరీలతో కాలనీవాసులు బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతున్నారు.అన్నారంలో దొంగల హల్చల్ తో బంగారం, నగదు, విలువైన వస్తువులు, మాయ మైపోయినయి. అంటూ వాపోతున్నారు కాలనీల ప్రజలు, ఇంటి తలుపులు పగలకొట్టి విలువైన వస్తువులను దొంగలించారు. అర్ధరాత్రి దొంగలు ఇల్ల చుట్టూ తిరుగుతూ, తలుపులు తెరిచేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అంటూ ప్రకృతి నివాస్ కాలనీ ప్రజలు కంటనీరు పెడుతున్నారు.ఇప్పటికైనా పోలీసులు మా గోడు పట్టించుకోని పెట్రోలింగ్ , చేసే విధంగా ఏర్పాటు, చేయాలని వేడుకుంటున్నారు ప్రకృతి నివాస్ కాలనీ ప్రజలు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు

7 లో..

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



2 లో..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు వినియోగించుకోవాలి
- బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి
- గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ పై ఆగ్రహం
- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

జిల్లా కేంద్రంలోని నాసర్ పుర వార్డు లో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళ వారం రోజున

మిగతా 2 లో..

## కొండాపూర్ అధికారుల ప్రత్యేక తీరేంటి?

- జిల్లా స్థయి అధికారుల ఆదేశాలు

పట్టించుకోనీ మండల పంచాయతీ అధికారులు

**కొండాపూర్ మెజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని ప్రభుత్వ అధికారుల తీరుపై ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామపంచాయతీ కార్యదర్శులు సెలవు తీసుకుంటే 15 రోజులపాటు కూడా ఆ గ్రామానికి ఇన్చార్జి

మిగతా 2 లో..

## ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

- విధులకు హాజరు కాని డాక్టర్లపై కలెక్టర్ అసహనం



మిగతా 2 లో..

సదాశివపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవల నాణ్యత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఉదయం సమయంలో

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



(మొదటి పేజీ తరువాయి..)

ఆకస్మికంగా పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి లీవ్ లెటర్లో చెక్ చేశారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ రోజు ఏలాంటి కేసులు వస్తాయని ఆరా తీశారు. మెడిసిన్ అందుబాటులో ఉందా సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి తెలిపారు. కాళ్ల నోపుల ద్వారా ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని రోజు 10 నిమిషాలు వ్యాయామం చెయ్యాలనీ రోగులకు సూచించారు. అధిక వర్షపాతం వలన చెరువులు పొంగి మత్తడి ద్వారా వెళ్తున్న క్రమంలో రోడ్లపైకి నిరుచేరే పలు రోడ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిద్దిపేట పట్టణం నుండి లింగారెడ్డి పల్లి మీదుగా చిన్నకొడుకు వెళ్ళే రోడ్ వెంబడి 32 వార్డ్ లో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున ఎర్ర చెరువు మత్తడి దూకి నీరు బ్రిడ్జి నిర్మాణం పూర్తికాక తాత్కాలిక రోడ్ పైన నీరు వెళ్తూ రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉన్నందున అర్ అండ్ బి అధికారులు బ్రిడ్జి నిర్మాణం లో వేగం పెంచాలని నీరు రోడ్ మీదకు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 1వ వార్డ్ లింగారెడ్డి పల్లి తుమ్మల కుంట చెరువు నిండి మత్తడి దూకి రోడ్లపైకి నీరు కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి డిఈ కి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలోని బస్తి దవాఖానను సందర్శించారు. అటెండ్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ తగు సూచనలు చేశారు. మెడిసిన్ సరిపడినన్ని అందుబాటులో ఉన్నాయా సీజనల్ వ్యాధికు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.

**సిద్దిపేట అర్బన్.**

మండల పరిధిలోని ఎన్సాన్పల్లి గ్రామ శివారులోగల తెలంగాణ సాధారణ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలోని వసతి గృహాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ బయట చెత్త చెదారం లోపల ఉడవకుండా ఎక్కడ చెత్త అక్కడనే ఉన్నందుకు ప్రిన్సిపల్ విష్ణు వర్ధన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు ఉడవడం తుడవడం చేయకపోతేనే ఇలా చెత్తాచెదారం పేరుకుపోతుందని సిబ్బందిపై ఆగ్రహించి శానిటరీ సిబ్బంది తో దగ్గరుండి శుభ్రం చేయించారు. బయట చెత్తాచెదారం లోపల ఇంత చెత్త ఉంటే సీజనల్ వ్యాధులకు మంచి అడ్డగా మారి విద్యార్థులు రోగాల బారిన పడతారని ఈ మాత్రం తెలియకుండా విధులు ఎలా చేస్తున్నారని ప్రిన్సిపల్ పై మండిపడ్డారు. హాస్టల్ మెయింటెనెన్స్ పై పూర్తి విచారణ జరిపి సమాచారాన్ని తీసుకురావాలని డిఈఓ శ్రీనివాస్ రెడ్డి కి ఫోన్ ద్వారా తెలిపారు. ప్రాంగణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో భోజనశాలను పరిశీలిస్తూ లోపల బండలపై మురికి చేరి జిడ్డు జిడ్డుగా ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసి వంట సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేసే చేయించారు. పక్కన గల తెలంగాణ సామాజిక గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల యొక్క వంటగదిని పరిశీలిస్తూ ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా వంట సిబ్బందికి తెలిపారు.

**నంగునూరు**

మండలంలోని రాజగోపాలపేట గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించారు. అటెండర్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ అందరి డిప్యూటెషన్లో రద్దు చేశామని తెలిపారు. ఓపి రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని స్టాఫ్ నర్స్ రాస్తూ మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ను ఆదేశించారు.

# ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి..)

ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కలెక్టర్ ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తనిఖీ సమయంలో ఉద్యోగుల హాజరు నమోదు రిజిస్టర్ పరిశీలించి, విధులకు హాజరు కాని కొంతమంది డాక్టర్లపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో సమయానికి హాజరయ్యేలా సూచనలు చేశారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరయ్యేలా బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మెడిసిన్ రిజిస్టర్ను పరిశీలించిన కలెక్టర్ , రోగులకు ఇవ్వాల్సిన మందుల చీటీని డాక్టర్లు పద్ధతి ప్రకారం కాకుండా తెల్ల కాగితంపై రాసి ఇస్తున్నారని గుర్తించారు. అలా రాయడం పారదర్శకత కాదని స్టాండర్డ్ ప్రిస్క్రిప్షన్ ప్యాడ్లను ఉపయోగించాలని వైద్యులకు సూచించారు. మందుల సరఫరా, స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేసి ఉండాలని ఆదేశించారు. అవసరమైన మందులు నిల్వలో ఉన్నాయా,రోగులకు అందించే ఔషధాల సరఫరాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని,ఆదేశించారు . ఆసుపత్రి లో పేషెంట్లకు అందిస్తున్న భోజన మెనూ, వంట నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా పరిశీలించారు చేశారు. ఆహారం రుచి, నాణ్యతను పరిశీలించి, భోజనం సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా పేషెంట్లతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. మందులు సమయానికి అందుతున్నాయా, డాక్టర్లు, నర్సులు సరైన సమయానికి అందుబాటులో ఉన్నారా, శుభ్రత, ఆహారం వంటి అంశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతలో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే సరిచేయాలని, నిరంతర శుభ్రత పాటించాలని సూచించారు.ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ ..జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి వైద్య సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్నందున, వారికీ అందిస్తున్న వైద్యసేవల నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా చూడాలని వైద్యులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి ,మండల పరిషత్ అధికారిణి లక్ష్మి , మునిసిపల్ కమిషనర్ ఉమ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వలసవాదుల టికెట్ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే కాదు, ఈ రెండు పార్టీల్లో టికెట్లు రానివారిని బీజేపీ ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ. "అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి" అందరూ టికెట్ కోసం పరితపిస్తుండగా, "ప్రజలకు సేవ చేయాలి" అనే ఆశయంతో నిలబడేవారి సంఖ్య తక్కువగానే ఉందని స్థానిక విశ్లేషకుల అభిప్రాయం. వలస నాయకులకు ప్రాధాన్యం ఇచ్చే ఈ టికెట్ రాజకీయంపై ప్రజలు ఏ తీర్పు ఇస్తారో స్థానిక సంస్థల ఎన్నికల వరకు వేచి చూడాలి

## కొండాపూర్ అధికారుల ప్రత్యేక తీరేంటి?

(మొదటి పేజీ తరువాయి..)

నెలకొంది. ఇటీవల ఒక ప్రధాన గ్రామపంచాయతీ కార్యదర్శి 10, 15 రోజుల సెలవు వెళ్ళినా, ఆ గ్రామంలో పౌర సేవలు, నిత్యపనులు పూర్తిగా అంతరాయం ఏర్పడినప్పటికీ ఇన్చార్జి నియామకం జరగలేదు. మండల పరిధిలో సంవత్సరాలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై జిల్లా స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినా, మండల పంచాయతీ అధికారులు వాటిని పట్టించుకోవడం లేదు. పనులను వాయిదా వేయడం, ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం కొందరికి అలవాటుగా మారింది. "ఈ మండలానికి ప్రత్యేక వెసులుబాట్లు ఉన్నాయా? లేక పై అధికారుల మాటే పట్టించుకోని అధికారులకే ఇక్కడ అధికారమా?" పై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

వాతావరణ శాఖ ప్రకటించిన మేరకు రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కి ప్రావీణ్య తెలిపారు. రానున్న 72 గంటల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యజిల్లా ఎస్ పి పారితోష్ పంకజ్ ,అదనపుకల్లెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి సంబంధిత కలిసి పాల్గొన్నారు .అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రావిణ్య సమీక్ష నిర్వహించారు. గత 24 గంటల్లో జిల్లాలో 37.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 1375 చెరువులు ఉండగా వీటిలో 75 చెరువులు నీటిపారుదల శాఖ పర్యవేక్షణలో ఉన్నాయని తెలిపారు . జిల్లాలో లో లెవెల్ బ్రిడ్జిల్ 6 ఉన్నాయి , బ్రిడ్జిల వద్ద అధికారులు పర్యవేక్షణ ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద హెచ్చరికలు తెలిపిన బోర్డులు ఏర్పాటు చేసినట్లు ,ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేసినట్లు కలెక్టర్ తెలిపారు. కాలినడకన వెళ్లే దారులలో గుర్తించి అవసరమైన చోట్ల ప్రమాద హెచ్చరికలు తెలియజేసేలా బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లను మూసివేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 20 ఎన్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు , 2 బోట్లు , లైఫ్ జాకెట్లు , అందుబాటులో ఉంచామని తెలిపారు . జిల్లాలోని అధికారులకు సిబ్బందికి సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. అధికారులు సిబ్బంది స్థానికంగా ఉండి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలను గుర్తించి లోతట్టు ప్రాంతాలలో నీరు వచ్చే అవకాశం ఉన్నచోట్ల ఇండ్లలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పునరావృతం కావడానికి వీల్లేదని అన్నారు. ప్రాజెక్టులు, చెరువులు, కుంటల్లోకి ఇన్ఫ్లో, ఔట్ ఫ్లోపై పూర్తి అవగాహనతో ఉండాలని నీటి పారుదల శాఖ అధికారులను, రెవిన్యూ ,పోలీస్ ఆదేశించారు.జిల్లాలో సహాయ చర్యల కోసం 20 ఇండియా ఆరు రెస్క్యూ టీం లను రెండు బోట్లను లైవ్ జాకెట్ల అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు . నారాయణఖేడ్ పరిధిలోని 27 గ్రామాలకు చెందిన 20 మంది గర్భిణీ స్త్రీలను ఇండ్ల నుండి తీసుకొని వచ్చి ఏరియా ఆసుపత్రిలో అడ్మిషన్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు . అత్యవసర పరిస్థితులలో తప్ప ప్రజలు ఎవరు బయటకు రావద్దని పిల్లలు, వృద్దులు ,మహిళలు అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు .మండలం యూసుఫ్ పేట గ్రామంలో పిట్టవా గు వద్ద గ్రామస్తులు హెచ్చరించినప్పటికీ లెక్కచేయకుండా వాగు దాటడానికి ప్రయత్నించిన మ్యాతరి శ్రీనివాస్ నీటి ప్రవాహంలో కొట్టుకపోగా అతని మృతదేహం ధర్మపురి గ్రామ పరిధిలో సుద్దవాగు వద్ద లభించింది. ఝరా సంఘం మండలం ,పొట్లపల్లి వద్ద నారింజ వాగు వద్ద నైవేద్యం సమర్పించడానికి వెళ్లి గల్లంతయిన గ్రామానికి చెందిన బోడ్ల భాస్కర్ ఆచూకీ కోసం గత రెండు రోజులుగా గాలిస్తున్నప్పటికీ అతని ఆచూకీ ఇంకా లభించలేదని అతని ఆచూకీ కోసం సహాయంతో గజ ఈతగాళ్ళు , ఎన్ ఎన్ డి ఆర్ ఎఫ్ ,బృందం సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపు చర్యలు ను జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి జహీరాబాద్ డి.ఎస్.పి లో పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ పంచాయతీరాజ్ శాఖ ,నీటిపారుదలశాఖ సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు .

# విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

## పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి...

## కన్నతల్లిదండ్రులతో చదువు నేర్పిన గురువులతో మర్యాదగా ప్రవర్తించాలి...

## సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి..

## గుడ్ టచ్ బాడ్ టచ్ ఈవిటీజింగ్ నూతన చట్టాల పై అవగాహన కల్పించిన దుబ్బాక సీఐ శ్రీనివాస్..



**దుబ్బాక మేజర్ న్యూస్:** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దుబ్బాక సి ఐ పాలేపు శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున బాలికల పాఠశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన పై మాట్లాడారు.పోలీసులు అంటే భయం వీడాలి ఏదైనా ఉంటే ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. పరీక్షలు అంటే భయపడవద్దు. ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు.ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలలని సూచించారు.ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలన్నారు. కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దన్నారు. ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్ట్ సాధిస్తారని తేలిపారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం సోషల్ మీడియా సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి ఇవి టీజింగ్ గుడ్ టచ్ బాడ్ టచ్ తదితర అంశాల గురించి సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి సైబర్ సెక్యూరిటీ మైనర్ డ్రైవింగ్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి సెల్ఫ్ కాన్ఫిడెన్స్ సెల్ఫ్ డిఫెన్స్ మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ స్వప్న ఉపాధ్యాయులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్ ఏఎస్ఐ మహిళ కానిస్టేబుల్ రజని కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ సక్సెస్.

## జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్. పరమేశ్వర్

**చేర్యాల :**



నేటి విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా విజయవంతంగా కొనసాగడం ప్రజల ఆకాంక్షకు నిలువెత్తు నిదర్శనమని, సహకరించిన విద్యాసంస్థల యజమాన్యాలకు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం జేఏసీ తలపెట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా సంపూర్ణంగా విజయవంతం కావడంతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల కొండాపూర్, కూటిగల్ తండాలు మొదలుకొని గురువన్నపేట, తపాస్ పల్లి వరకు పల్లెల నుండి పట్టణాల వరకు నాలుగు మండలాల పరిధిలోని 115 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, కళాశాలలో యజమాన్యాలు, విద్యార్థులు వంద శాతం సంపూర్ణంగా సహకరించారని, దాదాపు పరోక్షంగా మద్దతు పలికిన 30 వేల మంది తల్లిదండ్రులకు, విద్యా సంస్థల యజమాన్యాలకు ప్రతి ఒక్కరికి జేఏసీ కృతజ్ఞతలు తెలుపుతుందన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఈ సమస్యను ప్రజల ఆకాంక్ష కోణంలో చూడాలి తప్ప ఓట్ల కోసం, రాజకీయ కోణంలో కాకుండా ఎలాంటి కాలయాపన చేయకుండా ప్రజల తక్షణ అవసరంగా గుర్తించి రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చేత మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. రెవెన్యూ డివిజన్ వచ్చేంతవరకు త్వరలో కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ,పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, ఈరి భూమయ్య,జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు సుదర్శన్, ఆరుట్ల లింగం, సత్తాల మహేష్, పోషబోయిన పరమశేఖర్, లింగంపల్లి బాబు, మద్దూరి కనకయ్య, బండారి సిద్దయ్య, కత్తుల లక్ష్మారెడ్డి, శనిగరం శ్రీనివాస్,ఘనపురం అంజయ్య, శెట్టే శ్రీకాంత్, పుల్ల ఆంజనేయులు, పుల్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత తీర్చాలని బీఆర్ఎస్ ధర్నా

## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

**నంగునూరు: మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు సరిపడా ఎరువులను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నంగునూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ ఛైర్మన్ కోల రమేశ్ గౌడ్, నంగునూరు మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కూతురు రాజిరెడ్డి, వార్డోలు వేణుచక్రవర్తి, అనగోని పరశు రాములు, చెలికాని మల్లేశం, తాళ్ళపల్లి వీరయ్య గౌడ్, చింతల రాంరెడ్డి ఉల్లి మల్లయ్య, రచ్చ సిద్ధూ, గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, శనివారం బాబు, బెదురు తిరుపతి, ఎం డి అజీజ్, దేవులపల్లి కనకయ్య, మ్యాక కనకయ్య, ఆరేపల్లి రాజయ్య, వర్దోలు ఆయిలయ్య తదితరులు ఈ ధర్నాలో మాట్లాడుతూ నంగునూరు మండలం 20 వేలకు పైగా ఎకరాలలో వరి, మొక్కజొన్న, పత్తి, ఇతర పంటలు సాగయ్యాయని చెప్పారు. ఈ పంటలకు సరిపడా ఎరువులను సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందన్నారు. పంట సాగు అంచనాలను రూపొందించుకొని అందుకు అనుగుణంగా ముందస్తుగా ఎరువులను నిలువ చేయాల్సి ఉండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఆన్లైన్ నమోదు పేరిట ఒక రైతుకు ఒక ఎకరానికి ఒక బస్తా నిబంధన విధించడం సరైనది కాదన్నారు. డిమాండ్ కు అనుగుణంగా ఎరువులను నిలువ చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇప్పటికే గత ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని చెప్పారు. రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో రైతులు రుణ విముక్తులు కాలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులందరికీ సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎరువుల కొరతను తీర్చకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



# నేటితో ముగియనున్న రైతు బీమా దరఖాస్తు గడువు

**కోహెడ మేజర్ న్యూస్ :**



మండలం లోని తంగళ్లపల్లి రైతు వేదిక వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ ఆధ్వర్యంలో రైతుభీమా దరఖాస్తులు స్వీకరించారు.వారు మాట్లాడుతూ చేసుకోవడానికి బుదవారం13/08/2025 నాటికి గడువు ముగుస్తుంది అన్నారు.05/06/2025 నాటికి పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన 18-59 సంవత్సరాల వయస్సు గల రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు.దీని కోసం రైతు బీమా నామినేషన్ ఫామ్, పట్టాదార్ పాస్ పుస్తకం,రైతు ఆధార్ కార్డు మరియు నామినీ ఆధార్ కార్డు జత చేసి ఇవ్వాలి.రైతుబీమాకు నమోదు చేసుకున్న రైతు ఏ కారణం చేతనైనా మరణిస్తే ఆ కుటుంబానికి రూ 5 లక్షలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.రేపటిలోగా అర్హత కల్గిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లడం

# మనందరి బాధ్యత

## గాంధీ అంబేడ్కర్ ఆశయాల కోసం జై భారత్ సామాజిక విప్లవ రణభేరి సభలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సామాజిక విప్లవ రణభేరి ఆధ్వర్యంలో ఈనెల 17న గాంధీ అంబేద్కర్ల ఆశయ సాధన కోసం జరుగుతున్న సభను జయప్రదం చేయాలని కోరుతూ నేడు సంగారెడ్డి జిల్లా జయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ మహనీయుల చరిత్రను విద్యార్థి యువజనలకు ప్రజలకి తెలియజేయవలసిన కర్తవ్యం భారతీయులుగా మనందరి పైన ఉన్నదని గుర్తు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిరంతరము నిర్వహిస్తూ మన దేశ చరిత్రను మన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ భక్తి పెంపొందిస్తూ దేశ అభివృద్ధి కోసం వారి ఆశలను ఆచరణలో పెట్టాలని అందుకోసం మనందరం కృషి చేయాలని అన్నారు. సామాజిక విప్లవరణ రణభేరి రాష్ట్ర కన్వీనర్ ఖధిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి నేడు అంబేద్కర్ గాంధీ ఆశయాలు అవసరమని, ఆ మహనీయుల చరిత్ర నేటి ప్రజలు తెలుసుకుని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, నిజమైన దేశభక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జై భారత్ సామాజిక విప్లవ రణభేరి నాయకులు పల్లే కిషోర్ కుమార్, శివకుమార్, రోహిత్, డా. సుమన్, మధుకర్, మాల మహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అందోల్ మల్లేష్, ప్రసాద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి కూల్చివేతపై నిరసన



### సంగారెడ్డి బీజేపీ నేతల అరెస్ట్

**సంగారెడ్డి, ఆగస్టు 12:మేజర్ న్యూస్.**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని పాత పెద్దమ్మ గుడిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత నెలలో కూల్చివేసిన విషయం తెలిసిందే. దీనికి నిరసనగా హిందూ సంఘాలు మంగళవారం "చలో జూబ్లీహిల్స్" కార్యక్రమం చేపట్టాయి. ఈ కార్యక్రమానికి బయలుదేరిన సంగారెడ్డి జిల్లాకు చెందిన బీజేపీ నాయకులను పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో జిల్లా బీజేపీ కార్యదర్శి మందుల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు కసినివాసు, దోమల విజయకుమార్, మాజీ పట్టణ అధ్యక్షుడు ద్వారకా రవి, లక్ష్మణ్, సాయి కృష్ణ కాంత్ ఉన్నారు. జిల్లా కార్యదర్శి మందుల నాగరాజు మాట్లాడుతూ, "రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాది కాలంగా హిందూ దేవాలయాలను ఉద్దేశపూర్వకంగా కూల్చివేస్తోంది. హిందువులపై వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తూ, ఓ వర్గం ఓటు బ్యాంక్ కోసం ప్రయత్నిస్తోంది. హిందువులందరూ ఐక్యమై, సంఘటితమై, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి" అని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిని యథాస్థానంలో పునర్నిర్మించకపోతే ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

## రైతు బీమా కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

రైతులు రైతు బీమా కొరకు దరఖాస్తు చేసుకోవాలని రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు రైతులకు విజ్ఞప్తి చేశారు రైతుల ప్రయోజనం కొరకు ప్రభుత్వం అందిస్తున్న రైతు బీమా పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు 2020 జూన్ 5 తేదీ నాటికి రిజిస్ట్రేషన్ అయిన రైతులు డేటా భూభారతి ఫోటోలు వ్యవసాయ శాఖ అధికారులకు అందినట్లు తెలిపారు 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల రైతులు ఆగస్టు 13 లోపు తమ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఏఈఓ రైతు వేదికలో సంప్రదించి అవసరమున్న పత్రాలు జిరక్షలు సమర్పించాలి అని సూచించారు కావలసిన పత్రాలు రైతు బీమా దరఖాస్తు మరియు పట్టా పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ లామిని ఆధార్ కార్డు జిరాక్స్ మరియు బ్యాంక్ అకౌంట్ నెంబర్ అర్హులైన ప్రతి పట్టతారు రైతు స్వయంగా ఏఈవో ను కలసి ఈ పథకంలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నాలాచెరు కచూర్ రావు కోరారు

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని గ్రామాలలో కొత్తగా పట్టాదార్ పాస్బుక్ పొందిన రైతుల నుండి రైతు బీమా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామకృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి తప్పనిసరిగా దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్, లు తీసుకొని అందుబాటులో ఉన్న రైతు వేదిక వద్దకు వెళ్లి వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ లకు అందజేయాలని సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోనవసరం లేదని సూచించారు. ఈ దరఖాస్తులకు చివరి తేదీ ఈ నెల 13 వరకు మాత్రమే ఉందన్నారు. కాబట్టి రైతులు సకాలంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## పోడు భూములపై హక్కులం కోసం దిందా గ్రామస్తులు పాదయాత్ర.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**




పోడు భూములపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ కొమురంభీం జిల్లా చింతలమానేపల్లి మండల పరిధిలోని దిందా గ్రామస్తులు,చత్రపతి శివాజీ వంశస్థులు 43 మంది చేపట్టిన పాదయాత్ర మంగళవారం మధ్యాహ్నం కుకునూరుపల్లి కి చేరుకుంది. అక్కడనుండి హైదరాబాద్ వైపు వెళ్లే క్రమంలో వారు మాట్లాడుతూ దిందా గ్రామ శివారులో ఉన్న భూముల్లో దశాబ్దాల పాటు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. అడవి శాఖ అధికారులు వేధింపులకు గురి చేస్తూ కంచెలు వేస్తూ మాభూములను లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళు తెరిచి మా భూములకు మాకు ఇవ్వాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావు రాఖీ కట్టిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారికి రాఖీ కట్టి సోదరభావాన్ని వ్యక్తం చేసిన భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి . అనంతరం పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బలోపేతంపై, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు మరియు కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు హరీష్ రావు తో చర్చించారు. తర్వాత ఆదర్శ్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు



# చికిత్స కోసం చేయూతనివ్వండి

## నా భర్త ప్రాణాలు కాపాడండి



**కొండపాక మేజర్ న్యూస్....**
ప్రార్థించే పెదాల కన్న సాయం చేసే చేతులు మిన్న అంటారు.. అలాంటి చేతుల కోసం చేతులెత్తి ప్రాధేయపడుతోంది ఓ కుటుంబం. బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆసుపత్రిలో చేరిన ఓ నిరుపేద కార్మికుడికి వైద్యమందించలేని పరిస్థితుల్లో దాతల సహకారం కోసం వేడుకుంటోంది.ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రూ. 5 లక్షల వరకు ఖర్చు అయి దిక్కుతోచని స్థితిలో పడ్డామని ఇంటి ఇల్లాలు కన్నీటి పర్యంతం అవుతున్న సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం బందారం గ్రామంలో పలువురుని కంట తడి పెట్టిస్తుంది. వివరాల్లోకి వెళితే. బందారం గ్రామానికి చెందిన బడేకోలు ప్రసాద్ రెక్కల మీద జీవనం సాగిస్తున్నాడు. అతనికి భార్య ప్రతిభ,ఇద్దరు పిల్లలు శ్రీనాథ్, సుహర్షిత్ ఉన్నారు. కష్టం చేసుకుని కుటుంబాన్ని నెట్టుకొస్తున్న బడేకోలు ప్రసాద్ కు బ్రెయిన్ క్రనియోటమి ఆపరేషన్ జరిగి సిద్దిపేట ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. భార్య అతని చికిత్స కోసం రూ.5 లక్షలు ఖర్చు చేసి అప్పుల పాలైంది. మెరుగైన అతడి చికిత్స కోసం దాతల సహకారం కోసం ఎదురుచూస్తుంది. భర్తే తన ప్రాణమై కుటుంబ సభ్యుల సహకారంతో భర్తను కాపాడుకోవాలని ఆమె చేస్తున్న ప్రయత్నాన్ని చుట్టూ ప్రక్కల వారిని కంటతడి పెట్టిస్తుంది. మానవతా దృక్పథంతో నా భర్త బడేకోలు ప్రసాద్ వైద్యం కొరకు దాతలు ఆర్థిక సహాయం అందించాలని నా కుటుంబానికి అండగా నిలవాలని ప్రతిభ కన్నీరు మున్నీరు అవుతుంది. ఇంకా డబ్బులు పెట్టే స్థితిలో లేమని,ఎవరైనా మనసున్న మారాజులు సాయం చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలను వేడుకుంటుంది.దయచేసి ఎవరైనా దాతలు ఉంటే తమకు తోచిన సహాయాన్ని అందించి ఒక ప్రాణాన్ని,ఓ కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేయాలని, సాయం చేసే శాక్మనసున్న దాతలు నేరుగా కానీ, 97058 31208 ఫోన్ పే నంబర్ కు తోచిన సహాయం అందించాలని స్థానికులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.



## సీతారాం ఏచూరి గారి జయంతి సందర్భంగా..

## చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..

**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ.ఏచూరి 1952 ఆగస్టు 12న మద్రాసులో జన్మించారని ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు చెందిన వారని తెలిపారు.1974 లో యేచూరి స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎస్ ఎఫ్ ఐ ఆద్వర్యంలో 1975లో అత్యవసర పరిస్థితి సమయంలో జె ఎన్ యు లో విద్యార్థిగా ఉన్నప్పుడే యెచూరి అరెస్టు అయ్యారని అత్యవసర పరిస్థితికి ప్రతిఘటనను నిర్వహించారని గుర్తు చేశారు.1984లో ఆయన సి పి ఐ (ఎం) కేంద్ర కమిటీకి ఎన్నికదయ్యాన్నారు.1992 నుండి 2014 వరకు పొలిట్‌బ్యూరో సభ్యులుగా మరియు 2015 నుండి 2024 వరకు సి పి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని తెలిపారు.1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి ఉమ్మడి కనీస కార్యక్రమాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారనీ 2004 లో యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ ప్రభుత్వం మరియు 2023 లో ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ ఏర్పాటు సమయంలో సంకీర్ణ నిర్మాణ ప్రక్రియను చురుకుగా కొనసాగించారని తెలిపారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటులో దేశంలోనీ ప్రజా సమస్యల పైన నిరంతరం ప్రభుత్వాలను నిలదీస్తూ ప్రజా అనుకూలమైన విధానాలను ప్రతిపాదించే నాయకుడుగా ఉత్తమ పార్లమెంటు సభ్యుడుగా అవార్డులు పొందారని గుర్తు చేశారు.ఈ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. ఆయన ఆశించిన ఆశయాలను సాధించడానికి పార్టీ శ్రేణులు సానుభూతిపరులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ మండల టౌన్ నాయకులు ఎండి సాదిక్ బత్తుల రాజు ఎల్లం లక్ష్మీనరసయ్య, మల్లేశం ఎం డి సాజిద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**
మండలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాయికోడ్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏసయ్య సూచించారు మరో రెండు రోజుల పాటు మారి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు అందువలన అవసరమైతే తప్ప బయటకి రాకూడదని తెలిపారు పాటుపడ్డ ఇండ్లలో ఉండొద్దని మరియు అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలు పంటి భద్రతమైన చోట ఉండాలని వారు కోరారు వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయకూడదని తెలిపారు అవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు

## నేషనల్ లైబ్రేరియన్ డే సందర్భంగా ఎస్ అర్ రంగనాథ్ చిత్రపటానికి..

### పూలమాల వేసి నివాళులు అర్పించిన లైబ్రేరియన్ సిబ్బంది...



**దుబ్బాక మేజర్ న్యూస్:**
నేషనల్ లైబ్రరియన్ డే సందర్భంగా మంగళవారం రోజున శాఖ గ్రంథాలయం దుబ్బాక లో డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి నీవాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సిబంది గ్రంథాలయాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయులు సాంబ సార్ రాజేష్ యాదగిరి నరేందర్ విద్యార్థి నేత కీసర స్వామి లైబ్రరీని పాఠకులు భాష సౌజన్య రేణుక మౌనిక శ్రావణి అఖిల జ్యోతి పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్



**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్**
రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ అని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో మంగళవారం అయన విలేకరులతో మాట్లాడుతూ. ముందు చూపు లేని ప్రభుత్వం నిర్ణయాలతో యూరియా కొరతతో రైతులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.చెప్పులు లైన్లో పెట్టి యూరియా కోసం రోజుల తరబడి ఎదురుచూసిన దొరకని పరిస్థితి ఎరువుల బస్తాలు విపరీతమైన ధరలు పెంచి యూరియా కొరత సృష్టించి బ్లాక్లో అమ్ముకుంటున్నారు.దీంతో రైతులకు పెనుబారంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాటి నుండి రైతులకు రైతుబంధు సరిగ్గా ఇవ్వలేక రైతు బీమా చెల్లించక రైతులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు.కెసిఆర్ పది ఏళ్ల పాలనలో రైతులను రాజులు చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుల్లోజి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**నిజాంపేట్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండలం దర్గా తండకు చెందిన ధరావత్ శాంకి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 15,000 రూపాయల చెక్కును మంగళవారం లబ్ధిదారులకు అందజేసిన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి అలాగే కంగ్టి మండలం బోర్గి గ్రామానికి చెందిన సజన్ లాల్ ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 42,000 రూపాయల చెక్కును మంగళవారం లబ్ధిదారులకు అందజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ గంగారం మోహన్ మాజీ సర్పంచ్ రాజు మహాదాస్ దేవరాయ్, అమీర్ దాస్ తదితరులు పాల్గొన్నారు



## పేదలకు అండగా...కాంగ్రెస్ ప్రభుత్వం...!

### తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్

మెదక్ మేజర్ న్యూస్



పేద ప్రజలకు సిఎం సహాయ నిది వరం అని తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు అన్నారు, జగదేవపూర్ మండలం లోని పాలు గ్రామాలకు చెందిన సర్దెగని బాల్నరసమ్మ, గొర్లకడి ఉప్పలమ్మ, అలకుంట కనక రాజు ముక్కెర నర్సింలు, చంద్ర రెడ్డి, ఆకుల లక్ష్మన్, గుర్జకుంట నిర్మల, గుంద్రు స్వామి, కొంతం వెంకటేష్, రిషిత్ రెడ్డి, లకు సిఎం సహాయనిది చెక్కులను టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు సహకారంతో మంజూరైన రూ.6,80,000 /- వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా భాను ప్రకాష్ రావు మాట్లాడుతూ సీఎం సహాయనిది పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, జగదేవపూర్ మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు 6,80,000 / రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందని చెప్పారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి సబ్బండ వర్గాలకు పార్టీలకు అతీతంగా పనిచేస్తుందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల కల సహకారం చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బునారీ రాజు, కాంగ్రెస్ నాయకులు కిష్టయ్య, స్వామి లు పాల్గొన్నారు.

## సమాజసేవ స్ఫూర్తిగా అడుగులు

కొండాపూర్ మేజర్ న్యూస్



కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన సిరిగిరి కృష్ణమూర్తి ప్రస్తుతం బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా గ్రామస్థులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. అమెరికాలో ఉన్నత చదువులు పూర్తి చేసిన కృష్ణమూర్తి, తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగం చేపట్టి కొన్ని సంవత్సరాలు పని చేశారు. చిన్న వయసులోనే సమాజ సేవ పట్ల ఆకర్షితుడైన ఆయన, పేద ప్రజలకు అండగా నిలవాలని సంకల్పించి, ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలకు అంకితమయ్యారు.పేదలకు ఆర్థిక సాయం, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఆలయాల నిర్మాణం, మహనీయుల విగ్రహాల ఏర్పాటు వంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు. బీసీల సంక్షేమం, పేదల అభ్యున్నతి కోసం ప్రత్యేక ప్రణాళికలతో కృషి చేస్తున్నారు. రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అక్క కుమారుడు కావడం విశేషం. రాజకీయాల పట్ల కూడా ఆసక్తి చూపుతున్న కృష్ణమూర్తి, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం వస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ ప్రజలకు పేదవారికి మరిన్ని సేవలు అదించాలని ప్రజలు కోరుకుంటున్నారు

## హుషారుగా ఆటల పోటీలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్

సదాశివపేట మండలం కోనాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ ఉల్లాసంగా పోటీలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు అలాగే గెలుపొందిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం రోజు ప్రతిభ పురస్కారాలు ప్రధానం చేస్తామని తెలిపారు.

# పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

పోలీస్ స్టేషన్ ఆవరణ పరి శుభ్రంగా ఉంచుకోవాలి.......

రికార్డ్స్ అప్డేట్ చేసుకోవాలి......

విధి నిర్వహణలో అలసత్వం చేయరాదు......

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు....

ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకోవాలి......

ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలి......

పోలీస్ కమిషనర్ అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

జిల్లా పరిధిలోని చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమీషనర్ అనురాధ మంగళ వారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐకి సూచించారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ ఉంచుకోవాలని ఎస్ఐ ని హెచ్చరించారు.నమోదవుతున్న కేసుల విషయంలో పరిశోధన పారదర్శకంగా ఉండాలని ఎస్ఐకి సూచించారు.విధినిర్వహణలో అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజల ధన,మాన, ప్రాణరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలని ఎస్ఐ కి, సిబ్బందికి సూచించారు.ఎస్ఐ తో పాటు సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు.ఎస్ఐ మరియు సిబ్బంది సమిష్టిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.ఇసుక,జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని అన్నారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని అన్నారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు..పాత నేరస్తులైన కేడీలు, డీసీలు, సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని అన్నారు.పాత నేరస్తులపై నిఘా ఉంచాలని

## శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......

### పోలీస్ కమీషనర్ అనురాధ

సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ మంగళ వారం రోజున పదవీ విరమణ పొందిన హెూంగార్డ్ వెంకటేశంను కమీషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అనురాధ, ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ ఆయనను అభినందించి మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో హెూంగార్డుగా సుదీర్ఘంగా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినాడని శుభాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పేర్కొన్నారు. ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన హెూంగార్డ్స్ సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా హెూంగార్డు సంఘం అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉదయ్ భాస్కర్ తో పాటు సహచర హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాసంస్థల బంద్ విజయవంతం

మద్దూర్/మేజర్ న్యూస్...



చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ కార్యక్రమం మద్దూర్ మండల కేంద్రంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని చేపట్టిన విద్యాసంస్థల బంద్ కు సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన జేఏసీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మండల కన్వీనర్ పాకాల ఇసాక్, సిపిఐ మండల కార్యదర్శి జంగిలి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గడిపే రవి, చిలుక దశరథం, మహమ్మద్ ఫసి, నిమ్మల పరుశురాములు, బొల్లం రాజరత్నం, జేఏసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

# ఉత్తమ ప్రతిభావంతులు

**అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం**

**నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం.**

**ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వ్యాధుల సమూల నిర్మూలనకు శ్రీకారం చుట్టాలి**

**పశువులకు వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోండి:**

**నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**రామాయంపేట మేజర్ న్యూస్**

పశువైద్యశాల, ఎంపీడీవో కార్యాలయం, కల్వ కుంట్ల గ్రామంలో అంగన్వాడి ,ప్రాథమిక పాఠశాల, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం నిజాంపేట మండలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఆదర్శం. అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నిజాంపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ పశు వైద్యశాలను ఎంపీడీవో కార్యాలయం, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సెంటర్, సబ్ సెంటర్, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో కలెక్టర్ మాట్లాడి బ్లూ టంగ్ వ్యాధి నివారణకు ఇచ్చే టీకాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రిజిస్టర్లు, నమోదు వివరాలను తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు విస్తరించే ప్రమాదం ఎక్కువగా ఉండడంతో, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతపురం ఎంపీడీవో కార్యాలన్నీ పరిశీలించి నిజాంపేట మండల అభివృద్ధిపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యా ప్రమాణాలతో పాటు పాఠశాల వసతులు, అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభావంతులని కొనియాడారు గణితంలో నిష్ణాతులుగా ఉన్నారని చెప్పారు. సామర్థ్యాలు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం, ఎత్తు బరువు వివరాలు తెలుసుకుంటూ అంగన్వాడి పిల్లలు నాణ్యమైన పౌష్టిగా హారం అందించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి సెంటర్ నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నిజాంపేట మండలం ఆదర్శంగా నిలుస్తుందని జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకుంటే ప్రభుత్వం వెంటనే బిల్లులు జమ చేయడం జరుగుతుంది తెలిపారు ఇందిరమ్మ ఇండ్లు ప్లేసు లేక ఎవరైతే సెలెక్ట్ కాకపోవడం వల్ల ఎల్ టు లిస్టు ద్వారా ప్రభుత్వ నిబంధన మేరకు చర్యలు చేపడతామన్నారు. సబ్ సెంటర్ ను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యశాల అందాలని వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి సమయపాలనగా విధులకు హాజరుకావాలని సూచించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టామని ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ మీరు నిలవ లేకుండా చర్యలు తీసుకోవాలని మలేరియా డెంగ్యూ ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, రాజిరెడ్డి, మహేందర్ రెడ్డి తో పాటు వైద్యాధికారులు, సబ్ సెంటర్ సిబ్బంది, అంగన్వాడి పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్షా సమావేశం

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళ వారం రోజున ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ హైమావతి జూమ్ సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ వేగం పెంచాలని తెలిపారు. మార్కింగ్ చేసాక బేస్ మెంట్ లెవెల్ లోకి రాని వారి వివరాలు తన వద్దకు తీసుకురావాలని బేస్ మెంట్ లెవెల్ అయ్యాక ఇంజనీర్ అధికారులు విసిట్ చెయ్యడం లో పెండింగ్ ఉండకూడదన్నారు. మార్కింగ్ చేసుకొని వారితో మాట్లాడి సుముఖంగా లేని వారితో లేటర్ తీసుకుని మరొక లబ్ధిదారునికి అందజేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎల్1 అప్లికేషన్ లను పి ఏం ఏ వై యాప్ లో పంచాయతీ కార్యదర్శి లు రోజు వారిగా టార్గెట్ ఇచ్చి అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఏం పి డి ఓ లను ఆదేశించారు. రోజు గ్రామాలకు వెళ్లి పంచాయతీ కార్యదర్శి ల పనితీరును మానిటర్ చెయ్యాలి. ఏ మండలంలో ఇసుక కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ లో సైతం ఇందిరమ్మ ఇళ్లు వేగం పెంచాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అన్ని గవర్నమెంట్ ఆఫీస్ లలో సోలార్ పవర్ ప్లాంట్ కోసం ట్రాన్స్కో అధికారులు వచ్చి వెరిఫై చేసి దానికి సంబంధించిన ప్రక్రియ గూర్చి వివరిస్తారని దానికి సంబంధించిన ఫైల్ ను 2 రోజుల్లో తనవద్దకు తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్**



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలను ఈనెల 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని గాజుల రామారం మహారాజ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ తెలిపారు. మంగళవారం సదాశివపేట లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ లను సిపిఐ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను ఈనెల 20వ తేదీ నుండి 22 వరకు హైదరాబాద్ గాజులరామారం మహారాజా గార్డెన్ లో జరగనున్నాయన్నారు. ఈ సమావేశానికి సంగారెడ్డి జిల్లా సదాశివపేట కొండాపూర్ మునిపల్లి మండలాల నుంచి సిపిఐ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మి, శివలీల బుజ్జమ్మ పాల్గొన్నారు

## పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి విరాళం....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మండలంలోని జాలపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మాణానికి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ 50116 రూపాయల ఆర్థిక విరాళం ని గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్ మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న పోచమ్మ తల్లి గుడి పునర్నిర్మానానికి తమ వంతుగా 50116 రూపాయల విరాళాన్ని అందించడం జరిగిందన్నారు. పోచమ్మ తల్లి దీవెనలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండి గ్రామ ప్రజలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రామ్ రెడ్డి, గిరి కరుణ తిరుపతి, బూర గంగాధర్, గ్రామస్తులు మహిపాల్ గౌడ్, లక్ష్మారెడ్డి, సంపత్, నరసింహులు, ఓంకార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పంపిణీ

**మెదక్ మేజర్ న్యూస్**

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా తూప్రాన్ పురపాలక సంఘానికి 50వేల మొక్కల టార్గెట్ ఇవ్వగా వాటిలో భాగంగా ఇంటింటికి 6 మొక్కల చొప్పున 1వ వార్డు,హైదర్గూడా 12వ వార్డు లో చెట్లను పంపిణీ చేశారు, మున్సిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మొక్కలు పంపిణీ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్ , శానిటేషన్ మన్నె భాస్కర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, 1 వార్డ్ ఆఫీసర్ రవిశంకర్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రశాంత్, జవాన్లు ఇర్ఫాన్ వినోద్ అశోక్ విష్ణు అంగన్వాడి టీచర్ సుకన్య, మున్సిపల్ సిబ్బంది , మెప్మా ఆర్పి లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు

జిన్నారం మేజర్ న్యూస్:



బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ బి.కిషన్ ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యల్లో నిమగ్నమయ్యారు. ఔటర్ సర్వీస్ రోడ్డు సమీపంలోని మురుగు కాలువల వద్ద దోమలు వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ వేయించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

## తూప్రాన్ డివిజన్ క్రైమ్ రివ్యూ సమావేశం

మెదక్ మేజర్ న్యూస్



తూప్రాన్ లో డివిజన్ కార్యాలయంలో డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలతో, ఆగస్టు నెల క్రైమ్ క్రైమ్ రివ్యూ సమావేశం మంగళవారం నిర్వహించారు, జూలై నెలలో నమోదైన కొత్త కేసులు, పాత పెండింగ్ కేసులు, పూర్తికాని విచారణలు పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ పై సమీక్ష నిర్వహించి సీసీ కెమెరాల వ్యవస్థ పైన వాటి సంక్రమమైన పనితీరు భద్రత చెర్లపై చర్చించారు, అదేవిధంగా అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న జి 2, సి సి సి పరిష్కారాలపై సూచనలు చేశారు, డివిజన్లో పనిచేస్తున్న సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సందర్భంగా, సంబంధించిన బందోబస్తు ట్రాఫిక్ , ప్రజలకు శాంతి భద్రతలపై పైసమీక్ష నిర్వహించారు,తూప్రాన్ పోలీస్ డివిజన్ పరిధిలో అత్యుత్తమైన సేవలు అందించిన తూప్రాన్ పోలీస్ స్టేషన్ రైటర్ సాయిబాబాను డిఎస్పి నరేందర్ గౌడ్ అందించి అభినందించారు, ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజల భద్రత, చట్టవ్యవస్థ పరిరక్షణలో క్రమశిక్షణతో నిబంధనలతో పని చేసే సిబ్బందికి అందరికి ఆదర్శమని అన్నారు, కార్యక్రమంలో తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, రామంపేట సిఐ వెంకటరాజు గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్, తూప్రాన్ ఎస్సై శివానందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## రాజగోపాల్ పేట ఆరోగ్య కేంద్రన్నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మేజర్ న్యూస్, నంగునూర్:-

నంగునూరు మండలంలోని రాజగోపాలపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమవతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు,హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్ పరిశీలించారు. అందరి డిప్యూటేషన్లను రద్దు చేశామని తెలిపారు. ఓపీ రిజిస్టర్ మెడికల్ ఆఫీసర్ మాత్రమే రాయాలని సూచించారు. ఓపీ రిజిస్టర్ ను స్టాఫ్ నర్స్ రాసి మెడిసిన్ అందజేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.



# సీఎంతో కాంగ్రెస్ నేత కొల్లూరి భరత్ భేటి

రామచంద్రపురం మేజర్ న్యూస్

తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి తెల్లాపూర్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీ కొల్లూరి భరత్ సోమవారం కమాండ్ కంట్రోల్ భవనంలో కలిశారు. ఈ సందర్భంగా కొల్లూరి కుటుంబం నిర్వహిస్తున్న ఆస్క్ సొసైటీ (అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యూకేషనల్ సొసైటీ)పై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించి డేటా సైన్స్, ఇంగ్లీష్ నేర్పిస్తూ.. లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు సంపాదించేందుకు తోడ్పడుతున్న ఆస్క్ సొసైటీని ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్సిటీలో భాగస్వామ్యం కావాలని భరత్‌కు ముఖ్యమంత్రి సూచించారు. స్కిల్ తెలంగాణ లక్ష్యంలో ఆస్క్ సొసైటీ భాగస్వామ్యం అయితే పేద విద్యార్థులకు మరింత ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పూర్వం ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటులో కొల్లూరి భరత్ కీలక పాత్ర పోషించారు. అందుకోసం ఆయన ఆమరణ నిరాహార దీక్ష కూడా చేశారు. దీనికి ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి తెల్లాపూర్‌లో 1,070 గజాల స్థలం కేటాయించింది. దాంతో తెలంగాణలో తొలి గద్దర్ విగ్రహం తెల్లాపూర్‌లో ఏర్పాటైంది. అదే కొనసాగింపుగా అమరవీరుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలని కొల్లూరు భరత్ అభ్యర్థించగా ముఖ్యమంత్రి వెంటనే స్పందించి పది ఎకరాల స్థలాన్ని అందుకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.అయితే ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ఆస్క్ సొసైటీకి సామాజిక తత్వవేత్త శ్రీ కంచ ఐలయ్య గారు వైస్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. కాగా, శ్రీ కొల్లూరి సత్తయ్య ప్రెసిడెంట్ గా, శ్రీ కొల్లూరి భరత్ జనరల్ సెక్రెటరీగా ఉన్నారు.



## నిండుకుండలా మారిన చెక్ డ్యాములు

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం



మున్సిపాలిటీలోని జిన్నారం జంగంపేట ప్రధాన రహదారి పక్కన గల చెక్ డ్యాము పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద నీరు చెక్ డ్యాము లలో చేరడంతో చెక్ డ్యామ్ లు నిండుకుండలా మారాయి. దీంతో ఈ సంవత్సరం పంటలు బాగా పండుతాయని స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులో , వాగులు వంకలు, చెక్ డ్యాములు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకలను సంతరించుకున్నాయి.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

కంది, ఆగస్టు 12:మేజర్ న్యూస్.



కంది మండలంలోని కాశీపూర్ గ్రామం సర్వే నంబరు 108లోని ప్రభుత్వ భూమిపై కొంతమంది వ్యక్తులు అక్రమంగా షెడ్లు, ప్లాట్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించిన అధికారులు, మంగళవారం వాటిని కూల్చివేశారు. స్థానిక తహసీల్దార్ పర్యవేక్షణలో రెవెన్యూ, పోలీసు బృందాలు ఈ చర్య చేపట్టాయి. ప్రభుత్వ భూములపై ఎలాంటి ఆక్రమణలు సహించబోమని అధికారులు హెచ్చరించారు.

## చెరువులో మృతదేహం

మెదక్ మేజర్ న్యూస్

తూప్రాన్ పట్టణంలో మాసాయిపేట గ్రామానికి చెందిన గడ్డి లక్ష్మి భర్త దశరథ 45 సోమవారం తల్లి గడ్డి లక్ష్మి కి ఇద్దరు కూతుర్లు చిన్న కూతురు గడ్డి శ్రావణి 18 ఇంట్లో నుండి సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు వెళ్లిపోయినట్లు తూప్రాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది ,మంగళవారం ఉదయం తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో శవమై కనిపించింది, మాసాయిపేట నివాసి అయిన శ్రావణి కుటుంబం ప్రస్తుతం తూప్రాన్ లో నివసిస్తుంది సోమవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్లిన శ్రావణి కనిపించకుండా పోయింది పెద్ద చెరువులో గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు, ఆమె ఆత్మహత్య చేసుకోవచ్చని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

## పండుగ వాతావరణం లో విద్య బోధన కొనసాగాలి

### డిఇఓ రాధా కిషన్



మెదక్ మేజర్ న్యూస్

మంగళవారం పెద్దశంకరంపేటలో టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన భోధనాభ్యాస సామాగ్రిని ఆయన పరిశీలించారు. ఈ మేళాపై ఉపాధ్యాయులు డీఈఓకు వివరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తయారు చేసిన టీఎల్ఎంతో తరగతి గదిలోని చివరి విద్యార్థికి కూడా ఉపయోగపడి అర్థమయ్యేలా బోధన ఉండాలని, ఎఫ్ఎల్ఎంలో జిల్లా ముందుందన్నారు. జిల్లా లెవల్ టీఎల్ఎం మేళాను ఈ నెల 19న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం. కాంప్లెక్స్ హెచ్ఎంలు విఠల్, అశోక్రెడ్డి, హెచ్ఎంలు ఎ మారుతి, బి.శ్రీనివాస్, సత్యకుమార్, కుమార్. ఎన్.శ్రీనివాస్, ఆనంద్. ప్రసన్న, రాములు, గోపి, రిటైర్డు హెచ్ఎంలు రామచంద్రాచారి. విజయ్కుమార్ తదితరులున్నారు.

## మొక్కల తోనే మనుగడ సాధ్యం

జిన్నారం మేజర్ న్యూస్:

మొక్కలతోనే మనుగడ సాధ్యమని బొల్లారం మున్సిపల్ కమిషనర్ కిషన్ అన్నారు.మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ, సర్వీస్ రోడ్డులో గల నారాయణ కళాశాల సమీపంలో మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ యంత్రాంగంతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు పాటుపడేలా ప్రతి ఒక్కరూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి, ఏఈ కిష్టయ్య, సిబ్బంది, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాలు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారు దేవాలయం (గుడి) నిర్మించి సంవత్సరం పూర్తి కావడంతో వార్షికోత్సవం పురస్కారించుకొని రాయిపల్లి (డి) గ్రామంలో గ్రామస్థులు అమ్మవారికి ఉదయం నుంచి నైవేద్యం, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు, ప్రజలు అన్నదాన తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఉదయం నుంచి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ పుర వీధుల గుండా డప్పు చప్పుళ్ళతో మహిళలు బోనాలు సమర్పించారు. గ్రామంలో ప్రతి ఇంట శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ అమ్మవారికి ఉదయం నుంచి మహిళలు నైవేద్యం, ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి వార్షికోత్సవం పురస్కారించుకొని మహిళలు బోనాలు ప్రతి ఇంటా చేస్తూ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భారీ వర్షంతో అప్రమత్తంగా ఉండాలి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారి వర్షం కారణంగా రాయిపల్లి (డి) చౌరస్తా నుండి గ్రామానికి వేళ్లే రోడ్డులో వాగు (మొగులాగు) భారీ స్థాయిలో వరుద నీరు రావడంతో రాకపోకలు నిలచి పోయాయి. ఈ విషయం జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులకు వివరించడంతో తహసీల్దార్ దశరథ్ వచ్చి సమీక్షించి జేసిబి ద్వారా నీటికి అడ్డు వచ్చిన మట్టి, చేట్లు, పిచ్చి మొక్కలను క్లీన్ చేసి వరుద నీరు సాఫీగా ముందుకు సాగి పోయింది. భారీ వర్షాలు కురవడంతో ఈ రోడ్డు పై ప్రయాణం చేసే రాయిపల్లి (డి), బిడెకన్నె గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ విషయంపై తహసీల్దార్ దశరథ్ మాట్లాడుతూ బారీ వర్షం కురినప్పుడు రోడ్డు పై నుంచి భారీ వరుద ప్రభావం ఉన్నప్పుడు ప్రజలు ఎవ్వరు ప్రయాణం చేయరాదని, పంచాయతీ కార్యదర్శి, గ్రామ మంచ్యారిలకు సూచించారు. తహసీల్దార్ వెంట రెవెన్యూ సిబ్బంది, రాయిపల్లి (డి) తాజ మాజి సర్పంచ్ విజయ్ కుమార్, గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

## ఆత్మకూర్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం రోజున సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఆత్మకూర్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న విద్యాబోధనను పరిశీలించి, ఇంటర్నల్ మార్కుల కొరకు విద్యార్థులు వ్రాసినటువంటి రికార్డులను పరిశీలించడం జరిగిందని, ముందు ముందు జరగబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిరోజు ఉదయం 4 గంటలకు నిద్ర మేల్కొని, సబ్జెక్టు వారీగా అన్ని విషయాలు చదివి, అర్థం కాని విషయాలను వెంటనే తరగతిలో సబ్జెక్ట్ టీచర్స్ కు తెలిపి నివృత్తి చేసుకొని, వార్షిక పరీక్షల లో మంచి మార్కులు వచ్చే విధంగా కృషి చేయాలని తెలుపడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్.ఎం రామకోటయ్య, సిఆర్పిలు రాజేశ్వర్, మల్లేశం మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ నాయకుల దాడికి యత్నం

## వాట్సప్ గ్రూపులలో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ నాయకుల వ్యక్తిగత దూషణలు..



**మెదక్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేటలో బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం సాయంత్రం ఒకసారిగా దాడికి యత్తించారు.. పెద్ద శంకరంపేటలోని వాట్సప్ గ్రూపులలో వచ్చిన సోషల్ మీడియాలలో వచ్చిన కథనాలపై మంగళవారం పెద్ద శంకరంపేటలోని పలు వాట్సప్ గ్రూపులలో బి ఆర్ ఎస్.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలు చేసుకున్నారు.. ఈ క్రమంలో పెద్ద శంకరంపేటలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆందోళనకు దిగారు.. అది సమయంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ తో కలిసి జంగం శ్రీనివాస్ ఇంటికి రావడంతో ఒక్కసారిగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే వాహనంపై దాడికి యత్నించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న కేటా ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అక్కడి నుండి చదరగొట్టారు.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అక్కడికి చేరుకొని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్కు తరలించారు.. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ లపై కఠిన చర్యలు.. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి..సోషల్ మీడియాలలో వాట్సప్ గ్రూపులలో ఎవరైనా వ్యక్తిగత దూషణలకు పాల్పడితే ఆ గ్రూపు అడ్మిన్పై కఠిన చర్యలు తప్పవని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి హెచ్చరించారు. గ్రూపులలో వ్యక్తిగత దూషణలు పోస్టులు వస్తే గ్రూప్ అడ్మిన్ వెంటనే వాటిని తొలగించాలని సూచించారు.. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె వివరించారు...

## కొత్తగా పట్టా పాసుబుక్ వచ్చిన రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలి ఏడిఏ నూతన్ కుమార్

**నిజాంపేట్ మేజర్ న్యూస్**



నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామంలోనీ సోమవారం రైతులతో ఏడిఏ నూతన కుమార్ మాట్లాడుతూ కొత్తగా పట్టా పాసుబుక్ వచ్చిన రైతులు ఈరోజు వరకు రైతు బీమాకు దరఖాస్తు ఇవ్వనివారు రైతు బీమా దరఖాస్తుకు చివరి తేదీ 13 ఆగస్టు కావున రైతు బీమా కు దరఖాస్తు చేసుకొని వారు చివరి తేదీలోపు రైతులు నేరుగా వచ్చి బాచేపల్లి సొసైటీ కార్యాలయం వద్ద వివరాలు దరఖాస్తు చేసుకోగలరు దరఖాస్తు చేసుకొని యెడల ప్రమాదవశాత్తు మరణించిన ఇన్సూరెన్స్ రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయలు కోల్పోతారని ఎఈఓ వంశీ వర్ధన్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పోచయ్య సాయిలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కేజీవీల్స్ ట్రాక్టర్స్ తో రోడ్లపైకి వస్తే సీజ్ చేస్తాం

**మెదక్ మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని బీటీ రోడ్లు డాంబర్ రోడ్డుపై కేజీవీల్స్ టాక్టర్స్ లను నడిపిస్తే రోడ్డు దెబ్బతిని త్వరగా గుంతలుగా మారి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారుతున్నాయి లక్షల ప్రజాధనంతో నిర్మించిన రోడ్లను కాపాడుకోవడం ప్రజలందరి బాధ్యతని ట్రాక్టర్ యజమానులకు ముందస్తుగా పోలీసు వారి హెచ్చరిక కేజీవిల్ ట్రాక్టర్స్ రోడ్లపైకి వచ్చినప్పుడు పట్టీలు వేసుకొని నడపాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు పట్టీలు లేకుండా కేజీవీల్స్ టాక్టర్స్ ఎవరైనా అలాగే నడిపిస్తే ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మెదక్ మేజర్ న్యూస్**



గత రెండు రోజులుగా వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కల్హేర్ ఎస్సై మధుసూదన్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు మరో రెండు రోజులు కూడా భారీ నుంచి అతి బరి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమతంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఎవరు ఉండరాదని సూచించారు పరివాహ ప్రాంతాల్లో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని తెలిపారు మత్స్యకారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు వాగులు చెరువులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాటి వద్దకు వెళ్ళవద్దని, దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలను హెచ్చరించారు వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లకు షార్ట్ సర్క్యూట్ వచ్చే అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు వెళ్లొద్దని పశువులను కూడా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు, అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని పోలీసులకి సహకరించాలన్నారు.

## జిల్లాలో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, పశు సంపద నష్టం జరగవద్దు కలెక్టర్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో... అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు లికలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9391942254 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు.అధిక వర్షాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూరానున్న 72 గంటల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్లో తగు ఆదేశాలు జారీ చేసిన మేరకు అధిక వర్షాలు వల్ల జిల్లాలో ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణనష్టం పశు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు.రాబోవు రెండు రోజులు 13,14,15 మూడు రోజులు అధికారులకు సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు .